JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి । శనివారం 20-09-2025

Medchal - Malkajgiri । Saturday 20-09-2025

jayabherinews

సంపుటి : 02 । సంచిక : 115 । పేజీలు : 8 । వెల : 5

Vol. 02 । Issue 115 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889

call me

jayabheripaper@gmail.com






# లక్ష్య సాధన దిశగా తెలంగాణ

**ప్రపంచంలో అగ్రభాగాన నిలపాలన్న బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టె పెట్టుబడులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని, అవసరమైన భద్రత ఉంటుందని స్పష్టం చేశారు.**

**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 19 :**

ప్రతిష్టాత్మక పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో ఢిల్లీలో జరిగిన వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి గారు ప్రసంగించారు. పారిశ్రామిక రంగంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి లక్ష్యాలపై తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఈ ఏడాది డిసెంబర్ 9 న ఆవిష్కరించబోతున్నట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. లక్ష్య సాధన దిశగా పయనిస్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అందుకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. "పారదర్శకమైన పరిపాలన అందించడానికి రాజకీయ సంకల్పం కావాలి. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలన్నదే మా ఆలోచన. దేశంలోనే యువ రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ తెలంగాణకు, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047 రూపొందించాం. రాష్ట్రాన్ని భౌగోళికంగా మూడు ప్రాంతాలు.. కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజన చేశాం. కోర్

...మిగతాది 2 లో

# అమల్లోకి రానున్న కొత్త జీఎస్టీ

## భారీగా పెరగనున్న ఉద్యోగాలు, అవకాశాలు తగ్గనున్న 350 వస్తువుల ధరలు




**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 19 :**

సెప్టెంబర్ 22 నుంచి, భారత ఆటోమొబైల్ రంగం పెద్ద ఎత్తున మార్పులు చూడబోతుంది. ఆ రోజు నుంచే కొత్త జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వస్తాయి. కొత్త జీఎస్టీ హేతుబద్ధీకరణతో వాహన ధరలు తగ్గడం, పాత వాహనాలను కొత్త వాటితో రీప్లేస్ చేసే ప్రణాళికలు, ఈ రంగంలో పని చేస్తున్న 3.5 కోట్ల మందికి మద్దతు వంటి అంశాలు ఆటో ఇండస్ట్రీకి కొత్త వేగాన్ని అందిస్తాయి.భారత ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 రూల్స్ ఆటో రంగానికి & దాని సంబంధిత అన్ని పరిశ్రమలకు గేమ్‌ఛేంజర్ అవుతుంది. కొత్త జీఎస్టీ నిర్మాణం కింద, టూవీలర్లు, చిన్న కార్లు, ట్రాక్టర్లు, బస్సులు & వాణిజ్య వాహనాలపై పన్నులు తగ్గుతాయి. ఇది వాహన ధరలు తగ్గిస్తుంది, డిమాండ్ పెంచుతుంది & కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఈ సంస్కరణ మేక్ ఇన్ ఇండియా, PM గతి శక్తి & క్లీన్ మొబిలిటీ వంటి కార్యక్రమాలను కూడా సపోర్ట్ చేస్తుంది.నిజానికి, GST రేట్ల తగ్గింపు వల్ల వచ్చే మొదటి & అతి పెద్ద ప్రభావం కామన్ మ్యాన్‌పైనే ఉంటుంది. ద్విచక్ర వాహనాలు & చిన్న కార్లు 10% వరకు తక్కువ ధరకు అందుబాటులోకి వస్తాయి. జీఎస్టీ స్లాబ్‌ల తగ్గింపుతో పాటు కంపెనీలు అదనంగా డిస్కౌంట్లు కూడా ప్రకటిస్తున్నాయి. ఈ చర్యల ఫలితంగా గ్రామీణ & పట్టణ ప్రాంతాలలోనూ ఆటోమొబైల్ రంగానికి డిమాండ్ పెరుగుతుంది. ఇది లాజిస్టిక్స్ & సేవా రంగాలలో కూడా వృద్ధికి దారితీస్తుంది. ఇంకా, బ్యాంకులు, NBFCలు & ఫిన్‌టెక్ కంపెనీల ద్వారా లోన్ తీసుకుని వెహికల్స్ కొనుగోలు చేయడం సులభం అవుతుంది, EMI భారం తగ్గుతుంది. సంస్కరణల లక్ష్యం కేవలం వాహనాల ధరలను తగ్గించడం మాత్రమే కాదు, ఇది ఉపాధిపై కూడా ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. నివేదికల ప్రకారం, జీఎస్టీ 2.0 ఆటో & సంబంధిత పరిశ్రమలలో

...మిగతాది 2 లో



# తల్లి భాగాలేకపోతే పిల్లలు బాగుండరు

- పిల్లలు బాగుండకపోతే దేశం బాగుండదు
- తల్లి ఆరోగ్యం కోసం నరేంద్ర మోడీ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు
- దానిని కూడా ప్రజల్లోకి తీసుకొని వెళ్తున్నాం
- ప్రజలు పెద్ద ఎత్తున సహకరించాలని విజ్ఞప్తి
- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

తల్లి భాగాలేకపోతే పిల్లలు బాగుండరు.. పిల్లలు బాగుండకపోతే దేశం బాగుండదు తల్లి ఆరోగ్యం కోసం నరేంద్ర మోడీ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారని, దానిని ప్రజల్లోకి తీసుకొని వెళ్తున్నామని అందుకు ప్రజలు పెద్ద ఎత్తున సహకరించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు.మేడ్చల్ అర్బన్ జిల్లా ఆధ్వర్యం లో ఉచిత రక్త దాన శిబిరం ఉచిత కంటి చికిత్స మరియు దంత చికత్స కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో సెప్టెంబర్ 17 నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి..జై కిసాన్ జై జవాన్ నినాదం ఇచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి గారి,భారత జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు 15 రోజులపాటు అనేక సేవా కార్యక్రమాలు

...మిగతాది 2 లో

# రాష్ట్రంలో జల కళ ఉట్టిపడుతున్నది

**రాష్ట్రంలోని వివిధ జలాశయాల్లో 1,048 టిఎంసి నీళ్లు నిల్వ ఉన్నాయి. అంటే 80 శాతం మేరకు జలాశయాలు నిండుగా ఉన్నాయి. సోమశిల కండలేరు నీరు పుష్కలంగా ఉంది. సాగునీటి ప్రాజెక్టుల యాజమాన్యం కోసం సాగునీటి సంఘాలను గత 5 ఏళ్లలో నియమించకపోతే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి సంఘాల ఎన్నికలు పూర్తి చేశాం.**



**జయభేరి, విజయవాడ:**

పోలవరం ప్రాజెక్టుకు ఒక్కటి కాదు భూ సేకరణ నుంచి కాంట్రాక్టర్ల లిటిగేషన్ ల వరకూ అన్నీ సమస్యలే. ఒక్కొక్కటిగా పరిష్కరించాం. 2019 నాటికి మొత్తం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తి చేశాం. 2019 నాటికి డయాఫ్రం వాల్ 100 శాతం, స్పిల్ వే 100 శాతం, స్పిల్ వే కాంక్రీట్ 82 శాతం, ఫ్యాబ్రికేషన్ ఆఫ్ గేట్స్ 100 శాతం, స్పెల్ వే ఛానెల్ వర్క్ 75 శాతం, కాఫర్ డ్యాం 70 శాతం, పవర్ హౌస్ తవ్వకాలు 80 శాతం, ఆర్ ఎన్ సి 100 శాతం, ఎర్త్ వర్క్ లైనింగ్ 88 శాతం, ఎన్ ఎన్ సి 90 శాతం పనులు పూర్తి చేశాం. ఒకే రోజు 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ ను ఒకే రోజు వేసి గిన్నీస్ బుక్ లో ఎక్కాం. 2019 2024 మధ్య సివిల్ వర్క్స్ కేవలం 3.84 శాతం, ఆర్ ఆర్ ప్యాకేజీలో

...మిగతాది 2 లో

# ప్రజలను అప్రమత్తం చేయాలి జాగ్రత్తలు తీసుకోవాలి

- అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 19 :**

నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు

...మిగతాది 2 లో



# భారత్‌లోనూ Gen Z ఉద్యమం

- ఓటు చోరీని అడ్డుకుని రాజ్యాంగాన్ని కాపాడుతుందన్న రాహుల్ గాంధీ

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :**

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు చోరీ జరిగిందని మరోసారి ఆరోపించారు. ఓటర్ల జాబితాల నుండి 'కాంగ్రెస్ మద్దతుదారుల' పేర్లను సీఈసీ తొలగించిందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవారిని, ఓటు దొంగలను ప్రధాన

...మిగతాది 2 లో



# నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :**

సుంకాల యుద్ధం మధ్య, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా? ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశంఅమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా? అనేక ప్రశ్నలు ఉన్నాయి. వాటికి సమాధానాలు భారతీయులకే కాకుండా మొత్తం ప్రపంచం కూడా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం. మలేసియా వేదికగా మోదీట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాధినేతలు మొదటిసారి భేటీ కాన్నారు.ఆపరేషన్ సిందూర్‌పై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, భారత్‌పై భారీగా సుంకాల విధింపు వేళ ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెల అక్టోబర్‌లో మలేషియాలో జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై అందరి దృష్టి నెలకొంది.

...మిగతాది 2 లో

# చేనేతకు చిరునామా - బాపూజీ

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## లక్ష్య సాధన దిశగా తెలంగాణ

అర్బన్ ప్రాంతంలో కోటి మంది నివసిస్తున్నారు. కోర్ అర్బన్ ప్రాంతం సేవా రంగానికి వినియోగించాలని ఈ ప్రాంతంలోని కాలుష్య కారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నాం. సెమీ అర్బన్ ప్రాంతాన్ని తయారీ రంగం కోసం ప్రత్యేక జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించాం. తెలంగాణలో అభివృద్ధికి తగినట్లు 70 కి.మీ ఉన్న మెట్రోను 150 కి.మీ పొడిగించాలని నిర్ణయించాం. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారు.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తాం. అందుకు మూసీ నది పునరుజ్జీవంపై దృష్టి సారించాం. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నాం. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయి. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించాం. రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానత కల్పిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ దేశాలను పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాలను తెలంగాణలో కఠినంగా నియంత్రిస్తున్నాం. వాటి నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తమ ప్రభుత్వం మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తోంది. స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఒలింపిక్స్ పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు ఓడరేవు లేనందున, మచిలీపట్నం ఓడరేవుతో అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణ నుంచి జరుగుతోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉంది. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల ఆ దేశానికే ఎక్కువగా నష్టం చేకూర్చేలా ఉన్నాయి.." అని వివరించారు.

## అమల్లోకి రానున్న కొత్త జీఎస్టీ

35 మిలియన్లకు (3.5 కోట్లు) పైగా ఉద్యోగాలకు మద్దతు ఇస్తుంది. టైర్లు, బ్యాటరీలు, ఉక్కు, ప్లాస్టిక్, గాజు & ఎలక్ట్రానిక్స్ వంటి చిన్న పరిశ్రమలను బలోపేతం చేస్తుంది. డ్రైవర్లు, మెకానిక్‌లు, గిగ్ వర్కర్లు & సేవా రంగంలో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది జీఎస్టీ సంస్కరణ వల్ల మరో ప్రయోజనం ఏమిటంటే, ప్రజలు ఇప్పుడు తమ పాత & కాలుష్య కారకాల వాహనాల నుంచి కొత్త, ఇంధనసమర్థవంతమైన, EV ఆధారిత వాహనాలకు మారతారు. ఇది రోడ్డు కాలుష్యం & ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సాయపడుతుంది. బస్సులు వంటి ప్రజా రవాణా వినియోగాన్ని కూడా ప్రోత్సహిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాదు, భారత ప్రభుత్వం వాహనాల స్క్రాప్ పాలసీని మరింత బలోపేతం చేస్తోంది. రోడ్లపై నడుస్తున్న పాత, కాలుష్య కారక వాహనాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త వాహనాలు కొనుగోలు చేసేలా ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఇప్పుడు జీఎస్టీ నాలుగు స్లాబ్‌లుగా ఉంది అవి 5%, 12%, 18% & 28%. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి నాలుగు కాస్తా రెండు అవుతాయి. అంటే, రెండు ప్రధాన జీఎస్టీ రేట్లు (5% & 18%) మాత్రమే అమలవుతాయి. దీని వల్ల ఆటోమొబైల్ రంగంలో పన్నుల భారం తగ్గి, వినియోగదారులకు నేరుగా ప్రయోజనం కలుగుతుంది. లగ్జరీ & సిన్ గూడ్స్ మీద మాత్రం ప్రత్యేకంగా 40% పన్ను విధిస్తారు. ప్రభుత్వం దీనిని తదుపరి తరం GST హేతుబద్ధీకరణ అని చెబుతోంది. ఈ మార్పులన్నీ కలిసి ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త దశను & దిశను నిర్దేశిస్తాయి. వాహన విక్రయాలు పెరగడం, ఉత్పత్తి వృద్ధి, కొత్త టెక్నాలజీలకు ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ అన్నీ కలిసి పరిశ్రమను బలోపేతం చేస్తాయి. మొత్తంగా చూస్తే, సెప్టెంబర్ 22 తర్వాత ఆటోమొబైల్ రంగం ఇటు సామాన్య ప్రజలకు, అటు పరిశ్రమకు అందరికీ లాభదాయకంగా మారబోతోంది. ఏపీ శాసనసభలో గురువారం జరిగిన జీఎస్టీ సంస్కరణలపై స్వల్ప కాలిక చర్చ జరిగింది. జీఎస్టీ కౌన్సిల్ ఆమోదించిన కొత్త స్లాబ్‌లు ప్రజలకు వార్షికంగా రూ.8,000 కోట్ల లాభం చేకూర్చుతాయని అంచనా వేశారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ స్లాబ్‌లను 5% నుంచి 18% వరకు తగ్గించడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది. అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలకు మద్దతు తెలపడానికి తీర్మానం ప్రవేశపెట్టారు. చర్చలో శాసనసభ్యులు పాల్గొన్నారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. సంస్కరణలు ప్రజలకు ప్రత్యేక ఉపశమనం అని సీఎం చంద్రబాబు అన్నారు. పేదలు, కార్మికులు, విద్యార్థులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి మేలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గడంతో రైతులు రూ.2,000 కోట్ల చొప్పున లాభపడతారు. మా ప్రభుత్వం ఈ సంస్కరణల అమలుకు పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు ప్రకటించారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తన ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలను 'దీపావళి బహుమతి'గా వ్యాఖ్యానించారు. "ఈ మార్పులు ప్రతి కుటుంబానికి ఉపశమనం. ఆహారం, విద్య, ఆరోగ్యం వంటి అవసరాలపై జీఎస్టీ తగ్గడంతో పేదలకు ఖర్చులు మిగులుతాయన్నారు. రాష్ట్రంలో రైతులు, చిన్న వ్యాపారులు ఈ లాభాన్ని పొందాలంటే, మా ప్రభుత్వం స్థానిక స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని పవన్ ప్రకటించారు. చర్చ ముగిసిన తర్వాత, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంలో జీఎస్టీ సంస్కరణలకు పూర్తి మద్దతు తెలపడం, రాష్ట్రంలో అమలుకు అవసరమైన అందరు చర్యలు తీసుకోవడం, ప్రజలకు లాభాలు చేరేలా ప్రచారం చేయడం వంటి పాయింట్లు చేర్చారు. "ఈ సంస్కరణలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి , పేదలకు నిజమైన ఉపశమనం అందిస్తాయి" అని తీర్మానంలో పేర్కొన్నారు.

## నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

ఈ నెల చివర్లో న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (UNGA) సమావేశానికి ప్రధాని మోదీ హాజరు కావడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, మలేషియాలో ట్రంప్‌మోదీ సమావేశం గురించి ఇప్పటివరకు అధికారిక చర్చలు జరగలేదు. అంతేకాకుండా, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ఇద్దరు నాయకుల హాజరును ఇటు భారత్ అటు అమెరికా అధికారికంగా ప్రకటించలేదు. అయినప్పటికీ, ప్రధానమంత్రి మోదీ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం. ఈసారి కూడా ఆయన పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంది. ఇంతలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శిస్తారని మలేషియా ప్రధానమంత్రి దాతుక్ సెరి అన్వర్ ఇబ్రహీం ధృవీకరించారు. "అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శించి 47వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానని ఫోన్ చేశారు" అని అమ్ బ్యాంక్ గ్రూప్ స్వర్ణోత్సవ వేడుకల్లో మలేషియా ప్రధాని అన్వర్ అన్నారు. ప్రధాని మోదీ, డోనాల్డ్ ట్రంప్ ఎప్పుడు, ఎక్కడ కలుసుకుంటారు? దీపావళి నాడు ఈ ఇద్దరు స్నేహితులు కలుస్తారా? అన్నదీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇటీవల భారతదేశంలో నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్, అధ్యక్షుడు ట్రంప్ క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి, ముఖ్య నాయకుల సమావేశానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అయితే, ఆయన ఎటువంటి తేదీలను నిర్ధారించలేదు. గతంలో, జూన్ 17న జరిగిన ఫోన్ సంభాషణలో, ట్రంప్ భారతదేశాన్ని సందర్శించాలన్న ప్రధాని మోదీ ఆహ్వానాన్ని అంగీకరించారు. ప్రస్తుతం, ట్రంప్ ప్రయాణ ప్రణాళికలకు సంబంధించి భారతదేశానికి వాషింగ్టన్ నుండి ఎటువంటి అధికారిక సూచనలు అందలేదు.

## తల్లి భాగాలేకపోతే..

నిర్వహిస్తున్నామని తెలిపారు.. ప్రజలు వందల సంఖ్యలో రక్తదానం చేస్తున్నారు. తలసిమియా, సికెల్ సెల్ జబ్బులతో బాధపడే వారికి, ప్రమాదాల్లో గాయపడి రక్తస్రావం అయిన వారికి రక్తం అందించడానికి కార్పొరేటర్లు బిజెపి నేతలు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.. వర్షాలు వల్ల ఇల్లు మునిగిపోతున్నాయి. నిత్యవసర వస్తువులు తడిచిపోయాయి. ప్రభుత్వం తాత్సారం చేయకుండా.. పైసల కోసం చూడకుండా.. నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సాయం అందించాలి. హైదరాబాదులో పూర్తిస్థాయిలో అసెస్మెంట్ చేసి ఎక్కడ ముంపు గురవుతుంది, ఎక్కడ నాలాలు పొంగుతున్నాయి.. అంచనాలు వేసి స్ట్రాటజీ నాలా లాంటి ప్రోగ్రాం ని తీసుకొని దీనికి శాశ్వత పరిష్కారం అందించాలి. డాంబర్ రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. పది నిమిషాల ప్రయాణం గంట గంటన్నర సమయం పడుతుంది. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన రోడ్లన్నీ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. కాలనీలో మునిగిన ఇల్లు, గోడలు తడిచి ఫంగస్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అంటూ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇలలో బురద వచ్చి కరాబ్ అయిన ఇళ్లను ప్రభుత్వ యంత్రాంగం ద్వారా క్లీన్ చేయించి ప్రజలకు అందించాలని డిమాండ్ చేసారు.

# చేనేతకు చిరునామా - బాపూజీ



తెలంగాణా చరిత్రలో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు వినగానే ఉద్యమం, త్యాగం, నిబద్ధత గుర్తుకు వస్తాయి. కానీ ఆయనను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే చేనేత రంగంపై ఆయన చూపిన అచంచలమైన శ్రద్ధను తప్పక ప్రస్తావించాలి. ఎందుకంటే ఆయన వ్యక్తిత్వానికి మూలం మగ్గం, ఆయన ఆలోచనలకు ఊతం నూలు, ఆయన జీవితానికి బలమైన ఆధారం చేనేత కార్మికుల కష్టసుఖాలు.

**చేనేతను ఆవిష్కరించిన దృక్కోణం**

బాపూజీ దృష్టిలో చేనేత అనేది కేవలం వస్త్రం తయారీ కాదు. అది పల్లె జీవనానికి ప్రతిబింబం, శ్రమకు ప్రతిరూపం, కళాత్మకతకు అద్దం. నూలు దారంలో ఆవిష్కరించబడే బంగారు కాంతి వెనుక ఉన్న చెమట చుక్కల విలువ ఆయనకు బాగా తెలుసు. అందుకే చేనేత కార్మికుల సమస్యలు కేవలం ఆర్థిక సమస్యలు కాదు, అవి జీవన విలువలకు సంబంధించినవని ఆయన ఎప్పుడూ చెప్పేవారు.

**చేనేత అభివృద్ధి కోసం చేసిన యత్నాలు**

ఆయన రాజకీయ ప్రయాణంలో ప్రతి దశలోనూ చేనేత రంగానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రభుత్వ సహాయాలు నిలిపివేయబడిన సందర్భాల్లో పల్లెలోకి వెళ్లి మగ్గాల వద్ద కూర్చుని కార్మికులను ధైర్యం చెప్పారు. చేనేత వస్త్రాలకు గిరాకీ పెంచేందుకు ఉద్యమాలను నడిపారు. ప్రజలు స్వదేశీ వస్త్రాలు ధరించడం గౌరవంగా భావించేలా చైతన్యం కల్పించారు. చేనేత బజార్లు ఏర్పాటు చేసి, కార్మికుల ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ సృష్టించాలని పలు సందర్భాల్లో పట్టుదలగా వాదించారు.

**మగ్గధ్వనిలోనే ఆయన గుండె**

బాపూజీ చిన్ననాటి నుంచి మగ్గం పక్కన పెరిగినవాడు. ఆ మగ్గధ్వని ఆయన మనసులో శాశ్వత ప్రతిధ్వనిలా మిగిలిపోయింది. అందువల్ల ఆయనకు చేనేత గురించి చెప్పే ప్రతి మాట కేవలం నాయకుడి మాట కాదు, ఒక కుటుంబ సభ్యుడి హృదయ స్పందన. చేనేత కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడడమే ఆయన ధ్యేయమైంది.

**చేనేతలో సంస్కృతి – సమాజం**

ఆయన అభిప్రాయం ప్రకారం చేనేత కాపాడటం అనేది కేవలం ఉపాధి కాపాడటం కాదు, అది సమాజపు మూలాల్ని నిలుపుకోవడమే. ప్రతి వస్త్రంలో ఒక కథ ఉంటుంది, ప్రతి మగ్గంలో ఒక పల్లె గీతం దాగి ఉంటుంది. ఈ విలువను గుర్తు చేస్తూ ఆయన తరతరాలకు స్ఫూర్తి ఇచ్చారు.

**నేటి పాఠం**

బాపూజీ చూపిన మార్గం మనకు ఇప్పటికీ అనుసరణీయమే. యాంత్రిక యుగంలోనూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం, స్వదేశీ వస్త్రాల గౌరవాన్ని పెంచడం, గ్రామీణ కార్మికులకు జీవన భరోసా ఇవ్వడం —— ఇవన్నీ ఆయన కలల రూపకల్పనలు. నేటి సమాజం ఈ ఆలోచనలపై అడుగులు వేస్తేనే చేనేత రంగం పునరుజ్జీవనం పొందుతుంది.

**చేనేత చైతన్య స్ఫూర్తి – కొండా లక్ష్మణ్ బాపూజీ**

తెలంగాణా చరిత్రలో ఉద్యమవీరుడిగా, ప్రజాసేవకుడిగా, సమాజ మార్పు కోసం పోరాడిన మహానుభావుడిగా నిలిచిపోయిన పేరు కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆయన కేవలం రాజకీయ నేత మాత్రమే కాకుండా, రైతు - కార్మిక - బడుగు బలహీన వర్గాల నేస్తమూ. ముఖ్యంగా చేనేత రంగానికి ఆయన చేసిన సేవలు అమూల్యమైనవి.

**చేనేత రంగంపై బాపూజీ దృష్టి**

చేనేత అనేది కేవలం వృత్తి కాదు, అది సాంస్కృతిక వారసత్వం. బాపూజీ ఈ నిజాన్ని బలంగా గ్రహించారు. చేనేత కార్మికుడు తన జీవితాన్ని మెగ్గంలో కరిగించుకుంటూ, మగ్గధ్వనిని తన శ్వాసలో కలుపుకుంటాడు. అలాంటి వారి దౌర్భాగ్యం, బాధ, దారిద్ర్యాన్ని బాపూజీ ప్రత్యక్షంగా చూశారు. ఈ రంగాన్ని కాపాడకపోతే తెలంగాణ సంస్కృతే నశిస్తుందని ఆయన బలంగా నమ్మారు.

**చేనేత కోసం ఆయన చేసిన కార్యక్రమాలు**

బాపూజీ రాజకీయ జీవితంలో ముఖ్య భాగం చేనేత కార్మికుల పునరుజ్జీవనమే. చేనేత రంగానికి ప్రత్యేక విధానాలు రూపకల్పన చేయాలని ప్రభుత్వాలను పదే పదే కోరారు. చేనేత ఉత్పత్తుల కొనుగోలు హామీ ఇవ్వాలని, బజారులో వాటికి పోటీ లేకుండా రక్షణ కల్పించాలని ప్రయత్నించారు. "ప్రతి ఇంటా మగ్గం మోగాలి" అనే నినాదాన్ని ప్రజల్లో విస్తరింపజేశారు. చేనేతకారుల సమస్యలపై అసెంబ్లీలో, పార్లమెంట్‌లో గళమెత్తారు. చేనేత వస్త్రాలను ధరిస్తూ, ఆ వస్త్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు సందేశం ఇచ్చారు.

**చేనేతకారుల కోసం పోరాటం**

బాపూజీ కేవలం మాటల్లోనే కాక, క్షేత్రస్థాయిలో కూడా చేనేతకారుల సమస్యలపై పోరాడారు. చేనేత రంగం పతనమవుతున్న సమయంలో, మగ్గాలు మూతబడుతున్న వేళ, ఆయన చేనేత కార్మికుల ఊర్లకే వెళ్లి వారితో కూర్చుని మాట్లాడారు. వారి కన్నీళ్లు తుడిచి, వారి గళం ప్రభుత్వానికి వినిపించారు.

**చేనేతకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి**

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పిట్టల దుస్తులు, గోధుమరంగు లుంగీలు, కండువాలు వంటి అనేక చేనేత వస్త్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన వ్యక్తి కూడా బాపూజీ. ఆయన వల్లే చాలామంది మళ్లీ చేనేతను ధరించడం గౌరవంగా భావించారు.



✍ డా. చిటికెన కిరణ్ కుమార్
యుఎన్ఐసిసిడిఆర్ పురస్కార గ్రహీత
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు
ఐబిఆర్ఎఫ్ సభ్యులు
సెల్: 9490 841 284

**నేటికీ స్ఫూర్తి**

ఇప్పటికీ ఆయన "చేనేతను కాపాడడం అంటే సంస్కృతిని కాపాడటం" అనే ఆలోచన తరతరాలకు స్ఫూర్తి ఇస్తోంది. ప్రభుత్వం చేనేత రంగం కోసం అనేక పథకాలు చేపట్టడానికి కారణం బాపూజీ విత్తిన ఆలోచనలే. చేనేత కార్మికుల రక్షణ కోసం, మగ్గధ్వనిని కొనసాగించేందుకు ఆయన చూపిన దారి ఈ రోజుకీ మార్గదర్శకంగా నిలుస్తోంది. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని పరిశీలిస్తే ఆయనలో రెండు మూలాలు స్పష్టంగా కనపడతాయి - ఒకటి చేనేత బిడ్డగా పుట్టిన వంశం, మరొకటి రైతు బిడ్డగా పెరిగిన అనుభవం. ఈ రెండు మూలాలు ఆయనకు ప్రజాసేవలో ప్రత్యేకతను ఇచ్చాయి.

**చేనేత బిడ్డగా ఉన్న ప్రత్యేకత**

బాపూజీ చేనేత కుటుంబంలో పుట్టి పెరిగినవాడు. మగ్గం ధ్వని, నూలు వాసన ఆయన చిన్ననాటి జ్ఞాపకాలు. కష్టపడి నూలు నేసే కార్మికుల చెమట విలువ ఆయనకు తెలుసు. అందువల్ల చేనేత వృత్తి కేవలం జీవనోపాధి కాదు, కళాత్మకమైన సంస్కృతి అనే భావన ఆయనలో పెరిగింది. ఆయన చిన్నప్పటి నుంచే మగ్గం పక్కన కూర్చుని చేనేత జీవనాన్ని ప్రత్యక్షంగా చూసినందువల్ల, పెద్దయ్యాక చేనేత కార్మికుల కష్టసుఖాలకు అద్దం పట్టగలిగారు.

**రైతు బిడ్డగా ఉన్న ప్రత్యేకత**

చేనేతతో పాటు ఆయన వంశం వ్యవసాయానికి కూడా అట్టడుగున అనుసంధానమైంది. పల్లె జీవన విధానంలో రైతు కష్టాలు, భూమి మీద ఆధారపడే జీవనయానం ఆయనకు బాగా తెలిసినవి. వర్షాధార వ్యవసాయం, పంట నష్టాలు, అప్పుల భారాలు —— ఇవన్నీ ఆయన ప్రత్యక్షంగా చూసిన అనుభవాలు. అందువల్ల రైతు సమస్యలపై ఆయన ఎల్లప్పుడూ గళమెత్తేవారు. రైతు బిడ్డగా పుట్టడం వల్ల ఆయనకు భూమి విలువ, అన్నం విలువ బాగా అర్థమయ్యాయి.

**రెండు మూలాల సమన్వయం**

చేనేత బిడ్డగా ఆయన సంస్కృతిని కాపాడాలని కోరుకున్నారు. రైతు బిడ్డగా పుట్టి రైతు కష్టాలను తగ్గించాలని పోరాడారు. ఈ రెండు అనుభవాల సమన్వయం వల్లే ఆయన వ్యక్తిత్వం ప్రజా నాయకుడిగా ప్రత్యేకమైనది అయింది. బాపూజీ తనలోని చేనేతకారుని గుండెను, రైతు బిడ్డ గుండెను ఒకటిగా కలిపి, సమాజానికి అంకితం చేశారు.

## భారత్‌లోనూ Gen Z ఉద్యమం

ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రక్షిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ సాయంత్రం ఎక్స్ (X) లో ఒక పోస్ట్ పెట్టారు. దేశంలోని యువత, GenZ ఉద్యమం రాజ్యాంగాన్ని కాపాడుతాయని అన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో, "దేశంలోని యువత, విద్యార్థులు, Gen Z రాజ్యాంగాన్ని కాపాడుతారని భావిస్తున్నాను. వారు కచ్చితంగా ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తారు. ఓటు చోరీని వారే అడ్డుకుంటారు. వారికి నా సపోర్ట్ ఉంటుంది. ఎల్లప్పుడూ వారితోనే ఉంటాను. జై హింద్!" అని రాహుల్ గాంధీ పోస్ట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియాపై బ్యాన్ విధించడంతో జెన్ జెడ్ యువత ఆందోళన చేపట్టడంతో ఏకంగా నేపాల్ ప్రధాని రాజీనామా చేశారని తెలిసిందే. అనంతరం కొత్త ప్రధాని బాధ్యతలు చేపట్టారు. భారత్ లో ఓటు చోరీని అడ్డుకుని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేది జెన్ జెడ్ యువతే అని రాహుల్ గాంధీ చేసిన ట్వీట్ హాట్ టాపిక్ అవుతోంది. అంతకుముందు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్'లో మీడియాతో మాట్లాడారు. ప్రధాన ఎన్నికల అధికారి సాకులు చెప్పడం మాని కర్ణాటక CIDకి ఓటు చోరీకి సంబంధించిన ఆధారాలను సమర్పించాలని కోరారు. ఇతర రాష్ట్రాల ఫోన్లను ఉపయోగించి అలంద్‌లో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు ఆగంతకులు 6,018 ఓట్లను తొలగిస్తే, మహారాష్ట్రలోని రజోరాలోనూ 6,850 మంది కొత్త ఓటర్లను చేర్చారని తెలిపారు. ఇలా చేసిందెవరో ఈసీకి తప్ప ఇంకెవ్వరికీ తెలియదన్నారు రాహుల్. ఆయన చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవిగా పేర్కొంది అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాహుల్ గాంధీ రాజ్యాంగ సంస్థలపై పదేపదే చేస్తున్న ఆరోపణలు భారత ప్రజాస్వామ్యంపై ఆయనకు, కాంగ్రెస్‌కు నమ్మకం లేదని చూపిస్తున్నాయని, చొరబాటుదారులను రక్షించే రాజకీయాలు చేస్తున్నారని పేర్కొంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాహుల్ గాంధీ ఓటు చోరీ ఆరోపణలను 'తప్పుడు కథనం' అని కొట్టిపారేశారు. 'అతను గతంలో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరించారు, మేము షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్‌ను రద్దు చేయాలనుకుంటున్నామని ఆరోపించారు, కానీ అలాంటిదేమీ జరగలేదు' అని అన్నారు.

**రాహుల్ వ్యాఖ్యల్ని తప్పుపట్టిన అనురాగ్ ఠాకూర్..**

బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ కాంగ్రెస్ నేత షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ తెగలు (ST), ఇతర వెనుకబడిన తరగతుల (OBC) ప్రయోజనాల గురించి మాట్లాడవచ్చు, అయితే ఎన్నికల సంఘం (EC) నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమీక్షను వ్యతిరేకించడం ద్వారా చట్టవిరుద్ధమైన ఓటర్లను రక్షించడానికి ప్రయత్నించడం ఈ వర్గాల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తుందని అన్నారు.

**రాహుల్ గాంధీ ఏం చెప్పారు?**

కర్ణాటకలోని అల్లాండ్ నియోజకవర్గ గణాంకాలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మద్దతుదారుల ఓట్లను క్రమంగా తొలగించారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనిపై ఈసీ కమిషన్ స్పందిస్తూ, 'రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల్లో నిజం లేదు. అవి నిరాధారమైనవి. రాహుల్ గాంధీ భావించినట్లుగా, ఎవరి ఓట్లను ఆన్‌లైన్‌లో తాము తొలగించలేదు' అని తెలిపింది.

## జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీవీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ మొబైల్ మెసేజ్‌ల రూపంలో సందేశాలు పంపాలని ఆదేశించారు. తీవ్రత అధికంగా ఉన్నప్పుడు అత్యవసరం అయితేనే బయటకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని అధికారులకు సూచించి, తాగునీటి సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచి నీటి నాణ్యతను పరీక్షించాలలని పేర్కొన్నారు. ఎక్కడ తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. బస్తీలు.. లోతట్టు ప్రాంతం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నగర ప్రజలు ఇలాంటి పరిస్థితులలో మ్యాన్ హోల్ మూతలు తెరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. హైడ్రా, జిహెచ్ఎంసి, పోలీసు, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలి అని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## జల కళ ఉట్టిపడుతున్నది

కేవలం 3.88 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ అన్ని పనుల్ని ప్రారంభించాము. ఈ స్వల్ప కాలంలోనే 86.1 శాతం సివిల్ పనులు పూర్తి చేశాం. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో జల కళ ఉట్టిపడుతున్నది. రాష్ట్రంలోని వివిధ జలాశయాల్లో 1,048 టిఎంసి నీళ్లు నిల్వ ఉన్నాయి. అంటే 80 శాతం మేరకు జలాశయాలు నిండుగా ఉన్నాయి. సోమశిల కండలేరు నీరు పుష్కలంగా ఉంది. సాగు నీటి ప్రాజెక్టుల యాజమాన్యం కోసం సాగునీటి సంఘాలను గత 5 ఏళ్లలో నియమించకపోతే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి సంఘాల ఎన్నికలు పూర్తి చేశాం. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల వారు అద్భుతాలు సృష్టిస్తున్నారు. రూ.20 వేల కోట్లు కార్పస్ ఫండ్ ఉంది. రూ.50 వేల కోట్ల అప్పులు తీసుకుని తిరిగి చెల్లిస్తున్నారు. ఇలా అప్పు తీసుకుని డీఫాల్టర్లు లేకుండా తిరిగి చెల్లించడం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదు. రాష్ట్రంలో 38,457 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉన్నాయి. 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు పని చేస్తున్నాయి. 14 లక్షల నీటి సంరక్షణ కట్టడాలు ఉన్నాయి. మొత్తం 402 లక్షల ఎకరాలలో 106 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. అంటే కేవలం 26 శాతం మాత్రమే సాగు అవుతున్నది. అందుకే నదుల అనుసంధానం, నీటిపారుదల ప్రాజెక్టుల సత్వర పూర్తి అవసరం. 2014 నుంచి 2019 వరకూ రాష్ట్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం ఉన్నప్పుడు సాగునీటి రంగంలో రికార్డు స్థాయిలో రూ. 68 వేల 417 కోట్లు ఖర్చు చేసి చరిత్ర సృష్టించాం. గత ప్రభుత్వం ఉన్న ఐదేళ్లలో కేవలం రూ. 28,376 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఈ ఏడాది మన ప్రభుత్వం రూ.12,454 కోట్లు ఖర్చు చేసింది. మొత్తం ఈ ఐదేళ్లలో రూ. 70 వేల కోట్లు కన్నా ఎక్కువ ఖర్చు పెడతాం.

ఎవరు ఆపినా ప్రాజెక్టులు ఆగవని చెప్పి నీళ్లు ఇచ్చాను. కుప్పం వరకూ హంద్రీనీవా నీళ్లు ఇచ్చినప్పుడు కలిగిన ఆనందానికి మరేదీ సాటి రాదు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో కరవు ప్రాంతాలకు నీరిచ్చే వెలిగొండ ప్రాజెక్టుకు నేను 1996లో శంకుస్థాపన చేశాను. 2014 నుంచి 2019 మధ్య కాలంలో టన్నెల్ 1 పనులను దాదాపు 95 శాతం పూర్తి చేశాను. 2019 నుంచి 2024 మధ్య టన్నెల్ 1, టన్నెల్ 2 లను కలిపి పనులు కాకుండా కలగాపులగం చేశారు. పనులు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవం చేశారు. ఇంకా రూ 2,059 కోట్లు ఖర్చు చేయాల్సి ఉన్నా ప్రారంభించేశారు. మళ్లీ మనం అధికారంలోకి రాగానే వెలిగొండ పనులు వేగవంతం చేశాం. రూ.2,059 కోట్లు ఖర్చు చేసి వచ్చే ఏడాది జులై నాటికి రైతులకు నీళ్లు ఇస్తాం. గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, ఎర్రగొండపాలెం లాంటి కరవు పీడిత ప్రాంతాలకు నీరు పారిస్తాం. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును 1987లో ఎన్టీఆర్ సంకల్పించారు. 1996 మార్చి 11న జీడిపల్లి వద్ద నేను శంకుస్థాపన చేశాను. ప్రముఖ ఇంజనీర్ శివరామకృష్ణయ్య ఆయన సతీమణి పని చేసి ఈ ప్రాజెక్టుకు నీరు ఎలా పారుతుందో చెబితే చాలా మంది నవ్వారు. ఇప్పుడు దాన్ని సాకారం చేశాం. 738 కిలోమీటర్ల దూరం మల్యాల నుంచి నేరుగా కుప్పం వరకూ తీసుకువెళ్లి నీళ్లు ఇచ్చాం. ఈ ప్రాజెక్టు ద్వారా 498 మైనర్ ఇరిగేషన్ చెరువులు నింపుతున్నాం. 7 టిఎంసీల నీరు నిలిపే ఆరు రిజర్వాయర్లు పూర్తి చేశాం. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికి 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం.

# విద్యా,వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

✍ జయభేరి, గార్ల, సెప్టెంబ




రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం మూలంగా పేద విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోతుందని పిడిఎస్ యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీపై ఎంత శ్రద్ధ చూపుతుందో, అంత శ్రద్ధ విద్యా-వైద్య రంగాలపై చూపడం లేదన్నారు. రియంబర్స్మెంట్ ఫీజులు, స్కాలర్షిప్‌లు నెలల తరబడి విడుదల చేయక విద్యార్థులను కష్టాల్లోకి నెట్టేస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు ఒకటే ఆయుధం.కానీ పరిస్థితులు చూస్తే చదువు కంటే అప్పులు, నిరాశలు ఎక్కువయ్యాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.చదువు పూర్తి చేసుకుని ఒక కళాశాల నుండి మరో కళాశాలకు మారాలనుకునే విద్యార్థులను కాలేజీ యాజమాన్యం రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రాలేదు డబ్బులు కట్టి సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలని వేధిస్తున్నారు అని తెలిపారు.

ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో పేద విద్యార్థులు తమ సర్టిఫికెట్లు కూడా పొందలేక, ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.పేద పిల్లల భవిష్యత్తును తాకట్టు పెట్టిన ప్రభుత్వం, తల్లిదండ్రుల ఆవేదనను కనీసం గమనించడం లేదని అన్నారు.పేదరికం వల్లే వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు వదిలేస్తున్నారని, ఇది సమాజానికి ప్రమాదకరం అని హెచ్చరించారు. వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లకు సొంత భవనాలు లేవని,అద్దె భవనాల్లో విద్యార్థులు అతి కష్టాలతో ఉంటున్నారని వివరించారు. సురక్షితమైన నీరు, ఆరోగ్యకరమైన ఆహారం, పాఠశాలలకు సౌకర్యవంతమైన రవాణా లేకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువుపై దృష్టి సారించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న హాస్టళ్లకు తక్షణమే నిధులు కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వైద్యరంగంలోనూ అదే పరిస్థితి నెలకొన్నదని, పేదల ఆరోగ్యాన్ని కాపాడే బదులు ప్రభుత్వ ఆసుపత్రులు సిబ్బంది కొరతతో, ఔషధాల కొరతతో వాడుకలో లేవని మండిపడ్డారు. ప్రతి గ్రామానికి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే విద్యారంగం, వైద్యరంగం, హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు నవీన్, విక్రమ్, పవన్, మహేష్తదితరులు పాల్గొన్నారు.




## మహిళ ఆరోగ్యమే కుటుంబానికి ఆరోగ్యం

✍ జయభేరి, పరవాడ:

స్వశక్తి నారి సశక్తి పరివార్ అభయాన్ పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో భాగంగా పెదమూసిడివాడ గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ మహిళ ఆరోగ్యముగా ఉంటే కుటుంబము ఆరోగ్యంగా ఉంటుంది. ప్రతి మహిళ ఈ శిబిరం వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవలని కిషోర్ బాలికలు బ్లడ్ టెస్ట్ చేయించుకోవాలని మధుమేహము, రక్త పోటు ఉన్నవారికి కూడా చికిత్సలు అందించడం జరుగుతుందని మహిళలకు క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదముసిడివాడ సర్పంచ్ పల్లా నాగమణి, పి హెచ్ఎన్ జానకి రామన్, సూపర్వైజరీస్ ఎమ్మెస్ ప్రసాదు, హెచ్ వి పి వి రత్నం. ఎం ఎల్ హెచ్ పిస్, అంగనవాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యం.యన్. సురేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్లో ఎల్.జి. వారియర్స్ ఘన విజయం




✍ జయభేరి, పరవాడ:

ఎం.యన్. సురేష్ జ్ఞాపకార్థం సురేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 18,19,20 తారీఖుల్లో ఆంధ్ర యూనివర్సిటీ అవుట్ గ్రేట్ గ్రౌండ్ లో నిర్వహించబడుతుంది. శుక్రవారం నిర్వహించబడిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో రెండో మ్యాచ్లో ఎల్.జి. వారియర్స్ టీం, మిస్టిబుషి హిట్టర్స్ టీం తో తలపడింది. ఈ మ్యాచ్లో ఘనవిజయం సాధించిన ఎల్జి వారియర్స్ టీం సెమీఫైనల్ లో అడుగు పెట్టింది. ఈ మ్యాచ్ లో మొదటిగా బ్యాటింగ్ చేసిన ఎల్జి వారియర్స్ టీం 10 ఓవర్లకు 88 పరుగులు సాధించింది. తరువాత బ్యాటింగ్ దిగిన మిష్టిబుషి హిటర్స్ టీం 10 ఓవర్లకు 74 పరుగులు మాత్రమే చేసి, 12 పరుగులు తేడాతో ఓటమి చవిచూసింది. ఈ సందర్భంగా టీం కెప్టెన్ కే.నాగరాజు, వైస్ కెప్టెన్ గోల్డ్ గోవింద్ మాట్లాడుతూ టీం సభ్యులందరూ సమిష్టి కృషితో ఆడడం వల్లే ఈ విజయం సాధించిందని తెలిపారు.

## ఉత్తమ LFL HM గా పి కవిత ఎన్నిక



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ నియోజకవర్గం స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పి కవిత ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ముదిగొండ మండలం దేవరకొండ LFL HM గా ఎన్నికైన కవితను దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కవితను శాలువాలతో సత్కరించి అభినందించినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ 2025 అంతర్జాతీయ శాంతి ప్రతిభ అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్




✍ జయభేరి, దేవరకొండ :

ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో గురువారం నాడు హైదరాబాద్ లో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గోల్డెన్ ఫ్యూచర్ సేవా ఫౌండేషన్ వారు, మోర్డ్ ఆర్గనైజేషన్ 28 సంవత్సరాల వేడుకలలో భాగంగా ఇంపాక్ట్ 2025 అంతర్జాతీయ శాంతి ప్రతిభ అవార్డు ను సమాచార హక్కు చట్టం రక్షణ సమితి (ఆర్టీఐ2005) రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు.



## టీడీపీలో చేరనున్న ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు

### రాజీనామాలు ఆమోదించని మండలి ఛైర్మన్

✍ జయభేరి, విజయవాడ సెప్టెంబర్ 19:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ ముగ్గురు నేతలు టీడీపీ కండువా కప్పించుకోనున్నారు. వైసీపీలోని పదవులు, ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామాలు సమర్పించారు. కానీ మండలి ఛైర్మన్ ఇంకా వీరి రాజీనామాలను ఆమోదించలేదు. నెల్లూరు జిల్లాకు చెందిన బల్లి కళ్యాణ చక్రవర్తి, గోదావరి జిల్లాలు చెందిన కర్రి పద్మశ్రీ, గుంటూరుకు చెందిన మర్రి రాజశేఖర్ పార్టీ మారుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత, పార్టీ అంతర్గత సమస్యలు, నాయకత్వంపై అసంతృప్తి కారణంగా టీడీపీలో చేరాలని నిర్ణయించారు. వీరు కొన్నాళ్ల కిందటే..ఎమ్మెల్సీ పదవితో పాటు వైసీపీకి కూడా రాజీనామా చేశారు. కానీ మండలి ఛైర్మన్ మోషన్ రాజు వైఎస్ఆర్సీపీకి చెందిన ఎమ్మెల్సీనే. ఆయన రాజీనామాలను ఆమోదించడం లేదు. కైకలూరుకు చెందిన జయమంగళ వెంకటరమణ తన రాజీనామాను ఆమోదించడం లేదని కోర్టుకు కూడా వెళ్లారు. కోర్టు ఆలస్యం చేస్తున్నారని మండలి ఛైర్మన్ కు రూ. పదివేల ఫైన్ కూడా వేసింది. కానీ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బల్లి కల్యాణచక్రవర్తి.. 2019లో తిరుపతి నుంచి వైసీపీ తరపున లోక్ సభ కు ఎన్నికైన బల్లి దుర్గాప్రసాద్ కుమారుడు. ఎంపీగా ఉన్న ఆయన అనారోగ్యంతో మరణించారు. ఆయన కుమారుడు కల్యాణచక్రవర్తి ఎంపీ టిక్కెట్ ఆశించినప్పటికీ.. జగన్ ఎమ్మెల్సీ హామీ ఇచ్చి.. గురుమూర్తికి టిక్కెట్ కేటాయించారు. తర్వాత కల్యాణచక్రవర్తికి ఎమ్మెల్సీ ఇచ్చారు. మర్రి రాజశేఖర్ చిలుకలూరిపేట నేత. విడదల రజనీ కోసం ఆయన సీటు త్యాగం చేశారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తామని జగన్ హామీ ఇచ్చారు. కానీ ఎలాంటి పదవి ఇవ్వకపోగా.. విడదల రజనీని మళ్లీ ఇంచార్జ్‌గా చేయడంతో సొంత పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి టీడీపీలో చేరాలని నిర్ణయించారు. కర్రి పద్మశ్రీ కూడా .. టీడీపీలో చేరనున్నారు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీలు టీడీపీతో టచ్ లో ఉన్నారని తెలియగానే మండలి ఛైర్మన్ రాత్రికి రాత్రి అనర్హతా వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేసేవారు. అయితే ఇప్పుడు రాజీనామాలు సమర్పించి నెలలు గడుస్తున్నా నిర్ణయాలు మాత్రం తీసుకోవడం లేదు. ఇప్పుడు ఉన్న సంఖ్యాబలం ప్రకారం.. ఎవరు రాజీనామా చేసినా ఆ సీటు కూటమి ఖాతాలోనే పడుతుంది. అందుకే రాజీనామాలు ఆమోదించడం లేదన్న ప్రచారం జరుగుతోంది. వైసీపీకి రాజీనామా చేసిన వాళ్లు.. మళ్లీ తమ సీటు తమకే ఇస్తారన్న ఒప్పందంతోనే పార్టీలు మారుతున్నారన్న ప్రచారమూ జరుగుతోంది. ఇప్పటికే ఆరుగురు ఇలా రాజీనామాలు చేశారు. రాజీనామా చేసిన వారిలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం కూడా ఉన్నారు. చీరాలకు చెందిన ఎమ్మెల్సీ పోతుల సునీత బీజేపీలో చేరారు. కైకలూరుకు చెందిన మరో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ.. జనసేనపార్టీలో చేరుతారన్న ప్రచారం జరుగుతోంది. తన రాజీనామా ఆమోదం కోసం ఆయన కోర్టును కూడా ఆశ్రయించారు.

# లక్ష ల్లోవసూళ్లు..

## అటువైపు చూడని అధికారుల కళ్లు..?



- అవినీతికి ప్రతిరూపం పోచారం మున్సిపాలిటీ
- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..!?
- చర్యలు తీసుకుంటారా.. లేదా? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజాసంఘాలు..
- అవినీతిలో అధికారుల స్టైలే వేరు
- పర్మిషన్ ఒక లెక్క నిర్మాణం మరొక లెక్క
- ఒక్కో నిర్మాణం దగ్గర లక్షలు ముట్టాల్సిందే
- అవినీతికి పరాకాష్ట పోచారం మున్సిపాలిటీ

✍ జయభేరి, పోచారం, సెప్టెంబర్ 19 :

ఇప్పటివరకు మనం ఎంతోమంది అవినీతి అధికారులను నిత్యం చూస్తూనే ఉన్నాం కానీ పోచారం మున్సిపాలిటీ మాత్రం అవినీతిలో ఆస్కార్ అవార్డు అందుకోవడానికి ముందు వరుసలో ఉంటుంది. రాజకీయ నాయకులతో ను దగ్గరి సంబంధాలు నేరుపుతూ వారితో అంటకాగుతూ నిత్యం పోచారం పరిధిలో అవినీతికి పరాకాష్టగా మారిపోయారు. అన్ని హాస్టల్ నిర్మాణాలు జి ప్లస్ టు పర్మిషన్ తో ఆకాశాన్ని అంటే మేడలు నిర్మిస్తున్నారు.. ఒక్కో నిర్మాణం దగ్గర లక్షల రూపాయలు మెక్కుతూ అక్రమార్కులకు అండగా ఉంటున్న అధికారులు... ముఖ్యంగా పోచారం మున్సిపల్ పరిధిలోనీ యంనంపేట్ గ్రామంలో ఎక్కడ చూసిన విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్న అధికారులు మాత్రం తాను మేసిన లంచానికి కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ తీసుకొని వారికి చేదోడు వాదోడుగా ఉంటూ అక్రమ సొమ్ము ఆంబోతుల వేస్తున్నారు. తన అవినీతికి ఎవరు అడ్డు రాకూడదని హుకుం జారీ చేశాడట. ఎలాగూ వారు అవినీతి సొమ్ములో మునిగి తేలుతున్నారు కాబట్టి ఇతరులు ఎవరు ప్రశ్నించకూడదని వార్నింగ్ ఇస్తున్నాడట ఈ నీచపు అధికారులు. చేసేది ప్రభుత్వ ఉద్యోగం కానీ ప్రజలను పీల్చి పిప్పి చేయడంలో వీరు పీహెచ్డీ చేశారంటారు పోచారం మున్సిపల్ ప్రజలు. ఎన్ని ఆరోపణలు వారిపై వచ్చిన తనకు ఎదురులేదని రాజకీయ నాయకుల అండ తనకు కొండంత బలం అంటూ విర్రవీగుతున్నారు.. సదరు బిల్డింగ్లకు కోర్ట్ నోటీసులు జారీ చేసినా కూడా లెక్కచేయకుండా నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి... ప్రజలకు ఎప్పుడూ ఉపయోగపడని ఈ అధికారులు తమను ముప్పు తిప్పలు పెడుతున్నాడు అంటూ స్థానిక ప్రజలు ఆక్రోషం వెళ్లగకుతున్నారు. ఇకనైనా ఈ అధికారులను సస్పెండ్ చేసి ప్రజలకు కొంతైనా మేలు చేయాలని మేధావులు ఆశిస్తున్నారు. ప్రతిరోజు నోట్ల కట్టలు లేనిదే నిద్రరాని వీరి లాంటి వ్యక్తులు సమాజానికి ఎంత ప్రమాదకరమో వీరిని చూసినప్పుడు అర్థమవుతుంది. ఇకనైనా రాజకీయ నాయకులకు కాకుండా ప్రజలకు కొంతైనా ఉపయోగపడాలని ఆశిద్దాం.

## లోకల్ పోరు ఇంతింతకాదయా

✍ జయభేరి, హైద్రాబాద్, సెప్టెంబర్ 19:

ఇప్పుడు బిహార్ ఎన్నికల వేడి తెలంగాణకు తాకుతోంది. దీంతో రేవంత్ సర్కార్..లోకల్ పోరుకు వెళ్లేందుకు జంకుతుందట. కారణం బీసీ కోటా. ఈ అంశం ఇప్పుడు నేషనల్ ఎజెండా అయిపోయింది. తెలంగాణలో ఆల్రెడీ బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ చేశామని చెప్పుకునేందుకు రెడీ అయింది కాంగ్రెస్. కానీ ఇక్కడ సీన్ రివర్స్‌లో ఉంది. రాష్ట్రప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉంది. గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్ ఆగిపోయింది. ఇక బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్ జీవో జారీ చేసేందుకు రెడీ అవుతోందన్న లీకులు బయటికి వచ్చాయి. కానీ స్థానిక పోరు అంటేనే కాంగ్రెస్ వణికిపోతుందట. ఓవైపు యూరియా కష్టాల..ఇంకోవైపు వానలు, వరదలు, సర్కార్ హామీలు..అన్నీ కాంగ్రెస్‌ను కలవరపెడుతున్నాయి. ఇవన్నీ ఇంటర్నల్ విషయాలే అయినా.. నేషనల్ ఇష్యూగా కాంగ్రెస్‌ను కలవరపెడుతున్న అంశం బీసీ రిజర్వేషన్లు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఏ ప్రయత్నాలు సక్సెస్ కాకపోవడంతో.. అటు రాష్ట్రపతి, ఇటు గవర్నర్ ఇద్దరి దగ్గర పెండింగ్ లిస్ట్‌లో ఉండిపోయింది బీసీ రిజర్వేషన్ల అంశం. ఇది ఇలా ఉంటే.. సెప్టెంబర్ 30 లోపు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్ట్ డెడ్ లైన్ పెట్టింది. కానీ అంతలోపే ఎన్నికలకు వెళ్దామంటే..బిహార్ ఎన్నికలు కాంగ్రెస్‌కు గుబులు పుట్టిస్తున్నాయట.రాష్ట్రపతి దగ్గర బిల్లు, గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్ పెండింగ్‌లో ఉంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ పాస్ చేసిన బిల్లు కూడా పెండింగ్‌లోనే ఉండిపోయింది. పోనీ జీవో ద్వారా బీసీ రిజర్వేషన్లు ఇద్దామంటే కోర్టుల్లో నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. అలా అని బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిద్దామనుకుంటే బిహార్ ఎన్నికలు కాంగ్రెస్‌కు సవాల్ మారాయి. అక్కడ కూడా... బీసీలకు 42 శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్న ఒత్తిడి కాంగ్రెస్‌పై వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘడ్‌బంధన్..RJDకాంగ్రెస్ లెఫ్ట్ అలయన్స్‌కు బీసీ రిజర్వేషన్లు సవాల్‌గా మారే అవకాశం ఉంది.ఇప్పటికే..బీసీ కులగణన, 42 శాతం రిజర్వేషన్ అంశంపై.. తెలంగాణ మోడల్‌గా కాంగ్రెస్ జాతీయ స్థాయిలో ప్రచారం చేసింది. ఈ అంశంపై బీసీలను అట్రాక్ట్ చేయడంలో కాంగ్రెస్ కొంత సక్సెస్ అయ్యింది. దీంతో మోదీ సర్కార్ కూడా వచ్చే జనగణనలో..కులగణన చేస్తామంటూ ప్రకటించింది. ఈ సమయంలో ఇక్కడ పార్టీ ద్వారా బీసీలకు టికెట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తే.. బిహార్‌లో కూడా..ఇదే అంశం..కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలకు ఆయుధంగా మారే అవకాశం ఉంది.ఇది సొంత కూటమిలో కూడా..బీసీ నేతల అసంతృప్తి దారి తీయొచ్చు. దీంతో బిహార్ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయిందట కాంగ్రెస్ పార్టీ. అందుకోసం హైకోర్టును మూడు నెలల గడువు కోరేందుకు ఇప్పటికే అన్ని అస్త్రాలను సిద్ధం చేసి పెట్టుకుందట. పైకి బీసీ రిజర్వేషన్ల ఇద్దామంటే అడ్డంకులు ఉన్నాయని చెప్తున్నా..బిహార్ ఎన్నికలే కాంగ్రెస్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయట.



## రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ అందించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 19:**
హోంగార్డు సిబ్బందికి రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలపాలని సూచించారు.సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని, యూనిఫామ్ సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని, అందరం ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.భాస్కర్, హోంగార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 19:**
ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం బబులు నాయక్ తండ, పెద్దతండ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద తండాలో 10 ఇండ్లు మంజూరైనట్టు అట్టి 10 ఇండ్ల పనులు నిర్మాణ దశలో ఉన్నాయని, బాబుల్ నాయక్ తండాలో 5 ఇండ్లకు గాను 5 ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, పెద్దతండ పంచాయతీ కార్యదర్శి స్వరూప, బబ్బులు నాయక్ తండ పంచాయతీ కార్యదర్శి అల్తాఫ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన చేసిన స్పెషల్ ఆఫీసర్



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 19:**
తుర్కపల్లి మండలం బాబులు నాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 19:**
ప్రపంచంలో అన్ని వృత్తుల కెల్లా అత్యుత్తమైనది ఉపాధ్యాయ వృత్తి అని తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి విరజాల మాలతి అధ్యక్షతన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు కేవలం విద్యార్థులకే కాకుండా సమాజం మొత్తానికి ఆదర్శ పాయిరని వారి నడవడిక అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అనురాధ, రాజగోపాల్, ఇందిరా, వేణుగోపాల్ రావు, పులిజాల వీణ, రాణి, రేణుక, హారతి, దీప్తి, నిర్మల, రాజమైన అంబాజీ, జయప్రద, బికం సాహెబ్, వినోద రాణి, వాడపల్లి రమాదేవి, మల్లం చంద్రమౌళి ,బారపాటి అశోక్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, బాలమణి ,స్వరూపారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

- ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
- ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, పి ఏ పల్లి :**
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పిఏపల్లి మండలం తిరుమలగిరి,గుడిపల్లి మండలంలోని జి.బీమనపల్లి గ్రామల కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిందన్నారు.బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూవివాదాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బెంగళూరు వద్దంటోంది... విశాఖ రమ్మంటోంది..

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 19:**
బెంగళూరులో భారీ వర్షాలు, ట్రాఫిక్ సమస్యలు, రహదారుల్లో గుంతలు ప్రతి వర్షాకాలంలో జాతీయ స్థాయిలో చర్చకు తెరతీస్తుంటాయి. ఇటీవల "బ్లాక్‌బక్" అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ చేసిన ఒక ట్వీట్ కర్ణాటక వ్యాప్తంగా దుమారం రేపింది. ఈ విషయం జాతీయ స్థాయిలో మరోసారి ప్రస్తావనకు వచ్చింది. బ్లాక్ బక్ కంపెనీ సీఈవో "రోడ్లు గుంతలతో నిండిపోయి, దుమ్ముతో ఉన్న రోడ్లతో విసిగిపోయాను. ఇది మాకు చాలా ఇబ్బందికరంగా మారింది. గత ఐదేళ్లుగా ఈ పరిస్థితిలో ఎటువంటి మార్పు కూడా కనిపించడం లేదు. ఇక్కడి నుంచి వెళ్లిపోదాం అనుకుంటనున్నా" అని రాజేశ్ యాబాజీ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ కి కర్ణాటక ప్రభుత్వ నుంచి "బ్లాక్‌మెయిల్" అనే తరహాలో సమాధానం వచ్చింది.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బ్లాక్ బక్ కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీని విశాఖ పట్నం రావాలని ఆహ్వానించారు. "హేయ్ రాజేశ్, మీ కంపెనీని విశాఖకి తరలించేందుకు నేను ఆసక్తిగా ఉన్నాను. భారతదేశంలోని టాప్ 5 పరిశుభ్రమైన నగరాల్లో విశాఖపట్నం ఒకటి కాబట్టి, ఇక్కడ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నాం. అదేవిధంగా, మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా విశాఖ గుర్తింపు పొందింది. ఈ విషయంలో ఏమైనా సాయం కావలంటే దయచేసి నన్ను నేరుగా సంప్రదించండి" అని ఎక్స్ వేదికగా నారా లోకేష్ పోస్ట్ చేశారుకర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ అన్న పదాలు ప్రభుత్వం పట్టించుకోదు అని వ్యాఖ్యానించారు. బెంగళూరు సిటీ ప్రపంచస్థాయి సంస్థలకు ఆకర్షణీయంగా ఉందని, రోడ్డు మరమ్మతుల కోసం రూ. 1,100 కోట్లను కేటాయించామని చెప్పారు. అలాగే, కాంట్రాక్టర్లకు నవంబర్ చివరి వరకు గడువు ఇచ్చామని, ఎవరి బ్లాక్ మెయిల్ కు మేం భయపడేది లేదన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. 'ఇతర రాష్ట్రాలకు, ప్రత్యేకంగా ఏపీకి ఉన్న తేడా ఇదే. మా ప్రజల ఫిర్యాదులను మేము పట్టించుకుంటాం. కానీ బ్లాక్‌మెయిల్ అని పదాలు వాడుతూ తోసిపుచ్చం. మేం వారి ఫిర్యాదులను, అభిప్రాయాలను మర్యాదపూర్వకంగా స్వీకరించి, పరిష్కారం కోసం ప్రయత్నిస్తాం" అని నారా లోకేష్ ఎక్స్ వేదికగా మరో పోస్ట్ చేశారు. 9 సంవత్సరాలుగా ORR (బెల్లందూర్) మా ఇల్లు, ఆఫీసుగా ఉంది. కానీ ఇప్పుడు ఇక్కడ కొనసాగడం చాలా కష్టంగా మారింది. మేం బయటకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. గత కొంతకాలం నుచి నా సహోద్యోగుల సగటు ప్రయాణ సమయం 1.5+ గంటలకు పెరిగింది (కేవలం ఒకవైపు ప్రయాణం). గుంతలు, దుమ్ముతో నిండిన రోడ్లు, వాటిని సరిదిద్దాలనే ఉద్దేశ్యం తక్కువగా ఉండటంతో ఇబ్బంది అవుతుంది. ఇక్కడ నాకు ఏ మార్పు కనిపించలేదు అని రాజేశ్ యాబాజీ తన పోస్టులో రాసుకొచ్చారు.






## ఎన్ డిడిబి చైర్మన్ ను కలిసిన మదర్ డైరీ చైర్మన్

**తుర్కపల్లి, సెప్టెంబర్ 19:**
హైదరాబాదులో ఎన్ డిడిబి చైర్మన్ మనీష్ షా ను శుక్రవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో నష్టాల్లో ఉన్న రైతులకు ఇవ్వవలసిన బకాయిలు, బ్యాంకు రుణం మొదలైనవి, ఎన్ డి డి బి ద్వారా త్వరగా పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. అందుకు ఎన్ డిడిబి చైర్మన్ వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కమిషనర్ వెంకట గోపాల్
- విద్యార్థులతో కలిసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం




**జయభేరి, మేడ్చల్ :**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకర పరిస్థితులు నెలకొంటాయని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో సెయింట్ అంథోనిస్ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మురుగు నీటి కాల్వల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల సంభవించే వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత గురించి మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, డిఇ దుర్గాప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ చంద్ర మోహన్, ఎల్.వి మహిపాల్ రెడ్డి, ఇఇ నర్సింహారెడ్డి, వార్డు అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అమలుకు నోచని ఉక్కు ఫ్యాక్టరీ హామీ

**జయభేరి, బయ్యారం, సెప్టెంబర్ 19:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్న (ఉక్కు) స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని చర్లపల్లి సమీపంలోని పెద్దగుట్ట తో పాటు రామచంద్రాపురం, మొట్ల తిమ్మాపురం అటవీ ప్రాంతంలో 60 ప్లస్ శాతం కలిగిన ఇనుప ఖనిజ నిక్షేపాలు అపారంగా ఉన్నాయి. బయ్యారం ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే స్థానికంగా మూడు వేల మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో పదివేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల తోపాటు ప్రభుత్వానికి లాభదాయకంగా ఉంటుందని ఈ ప్రాంత వాసుల అభిప్రాయం. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అవసరమైన బొగ్గు, నీరు, డోలమైట్, విద్యుత్ వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 13వ షెడ్యూల్ లో తెలంగాణ రాష్ట్రంలోని బయ్యారం మండలంలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా సేయిల్ ఆధ్వర్యంలో 36 వేల కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో మాదిరిగా ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని ప్రకటించారు. అయితే ప్రకటన చేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. బయ్యారం మండలంలో 51 హెక్టార్ల పరిధిలోని అపారమైన ముడి ఖనిజ నిక్షేపాలున్నట్లు మైనింగ్ అధికారులు నిర్ధారించారు. ఏటా నాలుగు లక్షల టన్నుల ఖనిజాన్ని మైనింగ్ చేసిన 22 ఏళ్లకు సరిపడ ఖనిజాలు ఉన్నాయని, దేశంలో లబ్యం అవుతున్న ముడీ ఇనుప ఖనిజంలో 11 శాతం నిలువలు ఉన్నాయని, 60 శాతం నాణ్యత కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. అంతేకాక ఖమ్మం, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని నేలకొండపల్లి, కారేపల్లి, భీమదేవరపల్లి, గార్ల, గూడూరు, ములుగు మండలాల్లో దాదాపు వందల కోట్ల టన్నుల మేర ఇనుప ఖనిజ నిక్షేపాలు ఉన్నట్లు వెల్లడించారు. అయినా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పై కేంద్రం సర్వేలు సమీక్షలతోనే సంవత్సరాలుగా నాన్చుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేవని కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇటీవల చేసిన ప్రకటన ఈ ప్రాంత యువత ఆశలకు గండి కొట్టిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ అంశంపై కేంద్రం దాటవేత ధోరణి అవలంబించడం సరైంది కాదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా బయ్యారం ఉక్కు బిక్ష కాదు హక్కుగా భావించి ఉక్కు పరిశ్రమ డిమాండ్ నెరవేర్చాలని ప్రజలు, నిరుద్యోగులు, యువతీ, యువకులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.





## రిషబ్ శెట్టి, హోంబాలే ఫిల్మ్స్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కాంతార: చాప్టర్ 1'

2022లో విడుదలైన "కాంతార" బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. పాన్ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్స్ క్రియేట్ చేసింది. హోంబలే ఫిలింస్‌కి గ్రేట్ మైల్ స్టోన్ గా నిలిచింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి.కాంతారా: చాప్టర్ 1 కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సంవత్సరంలో బిగ్గెస్ట్ మూవీగా ఈ చిత్రం ఆడియన్స్ ముందుకు రానుంది. కాంతారా: చాప్టర్ 1 ట్రైలర్ 22 సెప్టెంబర్ 2025న మధ్యాహ్నం 12:45 గంటలకు విడుదల అవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు మేకర్స్ సోషల్ మీడియాలో అద్భుతమైన పోస్టర్ షేర్ చేశారు.హోంబలే ఫిలింస్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లలో కాంతార: చాప్టర్ 1 ఒకటి. ఈ చిత్రానికి బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించగా, అర్వింద్ కాశ్యప్ సినిమాటోగ్రఫీ, వినేశ్ బాంగ్లాన్ ప్రొడక్షన్ డిజైనర్. 2022లో వచ్చిన మాస్టర్‌పీస్ కాంతార విజయన్ని కొనసాగించడంలో హోంబలే ఫిలింస్ ఎలాంటి రాజీ పడలేదు. ఈ చిత్రంలో 500 మంది యోధులు, సుమారు 3,000 మంది ప్రజలు పాల్గొనే ఒక భారీ యుద్ధ సన్నివేశాన్ని రూపొందించారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో, 25 ఎకరాల పట్టణం నిర్మించి, దాదాపు 45-50 రోజులపాటు ఈ షూటింగ్ జరిగింది. ఇది భారతీయ సినిమా చరిత్రలోనే అతి పెద్ద సన్నివేశాల్లో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కన్నడతో పాటు హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం చేరువ కానుంది. కాంతార: చాప్టర్ 1 ద్వారా హోంబలే ఫిలింస్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది.

## వార్నర్ బ్రదర్స్‌తో SSMB29 ఒప్పందం?



మీడియాకు అప్‌డేట్లు ఇవ్వకుండా.. ఏ మాత్రం లీకులు లేకుండా.. గుట్టుచప్పుడు కాకుండా 'SSMB 29' చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి. అయితే.. ఆయన ఎంత కట్టుదిట్టంగా ముందుకెళ్తున్నా.. ఈ సినిమాకు సంబంధించిన ఏదో ఒక వార్త మాత్రం సోషల్ మీడియాలో వినిపిస్తూనే ఉంది. రీసెంట్‌గా కెన్యా షెడ్యూల్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన కాశీ సెట్‌లో తాజా షెడ్యూల్ మొదలైంది. హీరోహీరోయిన్లు మహేశ్‌బాబు, ప్రియాంక చోప్రాలతో పాటు ప్రధాన తారాగణమంతా ఈ షెడ్యూల్‌లో భాగమయ్యారట. అక్టోబర్ 10 వరకూ ఈ షెడ్యూల్ ఉంటుందని తెలిసింది.



## జాన్వీ సినిమా సంచలనం..

జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న తాజా చిత్రం హోమ్ బౌండ్ విడుదలకు ముందే రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాను కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్ వంటి అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శించారు. పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు కూడా వచ్చాయి. ఇప్పుడీ హౌమ్ బౌండ్ సినిమా మరో అరుదైన ఘనత దక్కించుకుంది. 2026 ఆస్కార్ అకాడమీ అవార్డులకు ఇండియా నుంచి హౌమ్ బౌండ్ మూవీ అఫీషియల్‌గా ఎంట్రీ సాధించింది. ఈ హిందీ సినిమాను దీనిని నీరజ్ ఘైవాన్ డైరెక్ట్ చేశారు.. ఈ సినిమాలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెథ్వా ప్రధాన పాత్రల్లో నటించారు. 2025 సెప్టెంబర్ 19న ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (FFI) దీనిని 2026 ఆస్కార్ అవార్డుల కోసం బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో భారతదేశం నుంచి అధికారిక ఎంట్రీ ఇచ్చింది. కరణ్ జోహార్, ఆదర్ పూనావాల్లా నిర్మించిన ఈ సినిమాకు హాలీవుడ్ దిగ్గజం మార్టిన్ స్కార్సెస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సినిమా కథ గ్రామీణ భారతదేశంలోని సామాజిక సమస్యలు, కులం, మతపరమైన వివక్షల చుట్టూ తిరుగుతుంది. సినిమా కథ ఇద్దరు గ్రామీణ యువకుల సామాజిక గౌరవం కోసం, ప్రభుత్వ ఉద్యోగాల కోసం చేసే పోరాటంపై జరుగుతుంది.. వాళ్ళ స్నేహితురాలిగా జాన్వీ కపూర్ కీలక పాత్రలో నటించింది. శ్రీధర్ దుబేయ్, నీరజ్ ఘైవాన్, వరుణ్ గ్రోవర్ రాసిన స్క్రిప్ట్ సామాజిక సమస్యలను స్పృశించేలా ఉంటుంది.. 2025 మే 21న 78వ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'అన్ సర్టెయిన్ రిగార్డ్' సెక్షన్‌లో ప్రీమియర్ జరిగింది.. అక్కడ దీనికి 9 నిమిషాల స్టాండింగ్ ఓవేషన్ లభించింది. హోమ్ బౌండ్ సినిమా సెప్టెంబర్ 26, 2025న థియేటర్లలో విడుదల కానుంది.. తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంటుంది.. ఈ సినిమా అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. 2025 టొరాంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో కూడా ఈ సినిమా ప్రదర్శించబడింది. ఆస్కార్ ఎంట్రీగా ఎంపిక కావడం ద్వారా హోమ్ బౌండ్ భారతీయ సినిమాకు గౌరవాన్ని తెచ్చింది. ఇది ఆస్కార్ రేసులో ఎలాంటి స్థానం సాధిస్తుందనే ఆసక్తి అందరిలో నెలకొంది.



## అమ్మ బాటలోనే..

ప్రముఖ సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా గారాల పట్టి అన్షు మాలిక చిన్నప్పటి నుంచే మల్టీ ట్యాలెంటెడ్. ఇప్పటికే రచయిత్రిగా పలు పుస్తకాలు రాసి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందీ స్టార్ కిడ్. అలాగే ఫ్యాషన్ పోటీల్లోనూ సందడి చేస్తోంది. సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటుంది. ప్రస్తుతం అమెరికాలో ఉన్నత చదువులు అభ్యసిస్తోన్న అన్షు ప్రతిభకు ప్రతీకగా మరో అవార్డు వరించింది. అమెరికా బ్లూమింగ్‌టన్‌లోని ఇండియానా వర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ కంప్యూటర్స్ చదువుతుంది రోజా కూతురు. తాజాగా అన్షుకు ప్రతిష్ఠాత్మకమైన మౌరీన్ బిగ్గర్స్ అవార్డు 2025-26 వరించింది. ఇండియానా వర్సిటీ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఉమెన్ అండ్ టెక్నాలజీ వ్యవస్థాపకురాలు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మౌరిన్ బిగ్గర్స్ టెక్నాలజీలో ఈక్విటీని ప్రోత్సహిస్తున్న వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. అలా ఈ సంవత్సరం రోజా కూతురు ఈ పురస్కారానికి ఎంపికైంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన వర్గాల వారి స్థితిగతులపై అధ్యయనం చేయడం, సాంకేతిక విద్యను పెంపొందించే కార్యక్రమాలకు నాయకత్వం వహించడం, మహిళలకు వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వడం, సోషల్ మీడియా ద్వారా పేదవర్గాలకు సాంకేతిక విద్యను అందించడం.. ఇలాంటి అంశాలపై పరిశోధన, వాటి కోసం పనిచేసిన అంశాల్లో అన్షుకి ఈ అవార్డును ప్రకటించినట్లు యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి. కాగా తనకు అవార్డు వచ్చిన విషయాన్నిసోషల్ మీడియాలో పంచుకుంది అన్షు. అంతేకాదు లోకల్ మీడియాలో తన గురించి ప్రచురితకమైన ఓ వార్త కథనాన్ని కూడా అందులో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. పలువురు నెటిజన్లు రోజా కూతురికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## యాక్షన్ కింగ్ అర్జున్ఐశ్వర్య రాజేష్ "మఫ్తీ పోలీస్" థ్రిల్లింగ్ టీజర్ లాంచ్

యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న 'మఫ్తీ పోలీస్' చిత్రాన్ని నిర్మాత జి. అరుల్ కుమార్ సమర్పణలో జి.ఎస్. ఆర్ట్స్ నిర్మిస్తోంది. నూతన దర్శకుడు దినేష్ లెట్చుమనన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పవర్ ఫుల్ టీజర్ లాంచ్ అయ్యింది. క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ టీజర్ థ్రిల్లింగ్ సన్నివేశాలతో అంచనాలను పెంచింది. ఇంటర్నెట్ అంతటా ప్రేక్షకుల నుండి ప్రశంసలను అందుకుంది. 'కొన్నిసార్లు చట్టాన్ని దాటి న్యాయం ఉంటుంది. ఇంకొన్నిసార్లు న్యాయాన్ని దాటి ధర్మం ఉంటుంది. కానీ మొత్తం లెక్కవేసి చూస్తే చివరికి ధర్మమే గెలుస్తుంది' అని అర్జున్ చెప్పిన డైలాగ్ స్టోరీ సెంట్రల్ ఐడియాని ప్రజెంట్ చేస్తోంది.

యాక్షన్ కింగ్ అర్జున్ పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. ఐశ్వర్య రాజేష్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో ఆకట్టుకున్నారు. ఇన్వెస్టిగేషన్ సీన్స్ థ్రిల్లింగ్ వున్నాయి. స్టైలిష్ మేకింగ్‌తో టీజర్ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అభిరామి, రామ్‌కుమార్, జి.కె. రెడ్డి, పి.ఎల్. తేనప్పన్, లోగు, వేల రామమూర్తి, తంగదురై, ప్రాంక్స్టర్ రాహుల్, ఓ.ఎ.కె. సుందర్ తదితరులు నటించారు.శరవణన్ అభిమన్యు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఆశివాగన్ సంగీతం అందిస్తున్నారు. లారెన్స్ కిషోర్ ఎడిటర్. అరుణ్ శంకర్ ఆర్ట్ డైరెక్టర్,యాక్షన్ కింగ్ అర్జున్, ఐశ్వర్య రాజేష్ తొలిసారి కలిసి పనిచేస్తున్నందున ఈ చిత్రంపై హ్యూజ్ బజ్ వుంది. ఈ సినిమా టీజర్ కు అద్భుతమైన స్పందన రావడంతో, మేకర్స్ ఇప్పుడు సినిమాను థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ సినిమా ఆడియో, ట్రైలర్, ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తారు.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**